"ఇదిగో చలాయించి వెళ్ళలు మాట్లాడుతూ ఉంది. నా ఉన్నాపాన్ని అయిదు నిమిషాల్లో ముగించాలనుకున్నాను. కాని, అప్పుడే అరగంట దాటింది. నిజానికి పెళ్ళాడేవారి గురించి ఎంత చెప్పినా కొంత మిగిలి పోతూనే ఉంటుంది. ఆమె తల్లి తండ్రులు ఎంత ఆలోచించి ఆమె కా పేరు పెట్టారో కాని ఆమె నిజంగా మూర్తీభవించిన సౌజన్యం. ఆమె మనకు దూరంగా వెళ్ళిపోతున్నారు. వెనుకంచ తమిళనాడే. అయితే, ఆమె ప్రిన్సిపల్‌గా ప్రమోషన్ మీద వెళుతున్నారు. కనక కాస్త సంతోషిద్దాం. కొంత కాలం పోయాక ఆమె మన కాలేజీ ప్రిన్సిపల్‌గా వస్తారని ఆశిద్దాం. . ."

సభలో ఒక్క చెప్పున చప్పట్లు మారుమోగాయి. కాని, వేదిక మీద కూర్చున్న సౌజన్యలో ఏ అలజడీ కలగ లేదు. నిజానికి ఇలాంటి చప్పట్లు విని విని, గ్లామరు పోయింది.

ఇంగ్లీషు లెక్చరరుగారి ఉన్నాపం కాగానే తెలుగు లెక్చరరు అందుకున్నారు. నిజానికి పేరి ఉన్నాపం ఏమీ చెప్పటం లేదు సౌజన్య. చిట్టి పేపర తమ ఏం మాట్లాడాలో అవి అలోచిస్తూంది. ఆమె ఆలోచనలు తన గత జీవితాన్ని ఆవరించాయి.

తాను ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షల్లో మార్కులు ఫస్ట్ వచ్చినప్పుడు జరిగిన ఆభినందన సభలో మొదటిసారి చప్పట్ల లోని రుచి చూసింది. అప్పుడు ప్రపంచాన్నే జయించినంతగా సంబర పడిపోయింది. తరవాత ఐ. ఎ. లో కాలేజీ ఫస్ట్ వచ్చినప్పుడూ అంతే. అయితే, అవే తన జీవితంలో ఆఖరి చప్పట్లు అనుకుంది అప్పుడు.

కాని, తరవాత ఇద్దరు అప్పలకు పెళ్ళిళ్ళు కావడం, పదిమంది ధర్మమా అని వాళ్ళు చేరే ఊళ్ళకు బదిలీ చేయించుకోవడం, మొదట చెరొక వంద రూపాయలు చొప్పున తండ్రి బుణం తీర్చుకోవడానికా అన్నట్లు సంసారి, తరవాత మానెయ్యడం, నాన్నగారు రిటైరు అయిన తరవాతకూడా కుటుంబ భారం మోయడానికి వారు ముందుకు రాకపోవడంతో తనే ధైర్యం చేసింది, తమ్ముని కొన్ని సగలు అమ్మేసి, తను బి. ఇడి. శిక్షణ పొంది, పరీక్ష పాస్ కాగానే దైవాధీన వల్ల వెంటనే ఉద్యోగం దొరకడం— ఈ సంఘటనలన్నీ వెనక్కి, మొన్నా జరిగినట్టు అన్నట్లు అప్పుడప్పుడు గుండెను పిండుతూనే ఉన్నాయి.

ప్రపుల్లచంద్ర

మళ్ళీ తన జీవితంలో చప్పట్లు మొదలైనాయి. ఉద్యోగ నిర్వహణలో తన ప్రతిభను గుర్తించి, తనను ఉత్తేజపరుస్తూ మోగిన, మోగుతున్న ఈ చప్పట్లే తన గుండెను గుచ్చే ముళ్ళను తాత్కాలికంగా తొలగించి, తనకు కాస్త ఊపిరి పోస్తున్నాయి. తన జీవితానికి ఒక అర్థం కలిగిస్తున్నాయి.

తను ఉద్యోగంలో చేరిన కొత్తలో అనుభవజ్ఞురాలంతా మంచి క్లాసులు తీసుకుని, శుద్ధ మొద్దుబన్ను క్లాసులన్నీ తనకు అప్పగించారు. అయినా, అదొక సవాలుగా తీసుకుని, ఓరిమి మొత్తం ఉత్సాహంతో పిల్లలతో అడి, పాడి, అవసరం అయితే వాళ్ళని కొట్టి, తిట్టి మార్కులు అయిపోయిన తరవాతకూడా వాళ్ళని కూర్చోబెట్టి చదివించి, పబ్లిక్ పరీక్షల్లో మంచి ఫలితాలు మాన గలిగింది. విద్యార్థులే కాకుండా ఉపాధ్యాయులూ కూడా ఆ ఫలితాలు చూసి దిగ్భ్రమ చెందారు. పైపైన విద్యార్థులు, తన చుట్టు అంటూన్నా మనకుండా తనకు మన్నాం చేయబూనుకున్నారు. పెద్దమ్మాయిలుకూడా వాళ్ళని ప్రోత్సహించడంతో తమ ఇక అడ్డు చెప్పలేక పోయింది.

ఆ నాటి సభలో ప్రసాద్ అనే విద్యార్థి— "మేమంతా శుద్ధ మొద్దు బుర్రలమని ప్రతి మాష్టారు మమ్మల్ని తిడతారు, ఎంత చెప్పినా మీకు అర్థం కాదురా అంటూ పాఠాలు సరిగా చెప్పేవారు కాదు. అలాంటి తరుణంలో అమ్మగారు వచ్చి మాకు ఒక కొత్త అమ్మ తెలిసేలా చేశారు. మా జీవితంలో ఆశాజ్యోతిని వెలిగించారు. పైపైన ముఖ మాత్రి కాదు; మా అమ్మగారిది.



ఆంధ్ర ప్రదేశ్‌కు మా ఏజంట్లు:

మెస్సర్స్. రావు అండ్ రావు, తెనాలి. మెసర్స్ ఏజన్సీస్ ఒంగోలు.

మంచిరోజులు వచ్చాయి

వారు అమ్మగారు మాత్రమే కాదు; మాకు కొత్త జీవితాన్ని ప్రసాదించిన దేవతామూర్తి'' అంటూ ఆవేశంతో ఊగిపోయాడు.

అప్పుడు మోగిన చప్పట్లు తన హృదయ కుహరంలో ఇప్పటికీ వినిపిస్తున్నాయి. అప్పుడు తను పొందిన అనుభూతి అవ్యక్తం. ఆ చప్పట్లు తన కిచ్చిన ప్రోత్సాహం, ఆత్మవిశ్వాసం ఏ కొలతకూ అందనివి. అప్పటి నుండి తను వెనకడుగు వేయనే లేదు. ఏ ఏటి కా ఏడు మంచి ఫలితాలు సాధిస్తూ విద్యార్థుల, ఉపాధ్యాయుల, గ్రామస్థుల అభిమానం స్థాయిదుతూనే ఉంది. సన్మానాలు జరుగుతూనే ఉన్నాయి. చప్పట్లు మోగుతూనే ఉన్నాయి. కాని, రాను రాను చప్పట్ల లోని గ్లామరు తగ్గిపోతూ ఉంది.

కాని, ఈ సారి ఆమె హృదయం నిండా గుబులు. ఇంతవరకూ ఆమె నడిచింది. ఇకనుండీ నడవడమే కాదు, నడిపించాలి. ఈ బాధ్యత తమ మోయగలదా? మోసి, మెప్పించగలదా?

బొంకులదిబ్బ ఒక పల్లెటూరు. చిన్న హైస్కూలు. ఉత్తమ ఉపాధ్యాయుడుగా జాతీయ బహుమతి పొందిన దాసుగారే కాక ఆమె అభిమాన శిష్యుడు ప్రసాద్ కూడా అదే స్కూలులో పని చేస్తున్నాడని తెలిసి కాస్త ధైర్యం కలిగింది. మంచి రోజు చూచుకుని ముందు తను ఒక్కతే బయలుదేరింది ఛార్జి తీసుకోవడానికి.

స్కూలు ఆకారంలో ఉన్న చక్కని కొత్త బిల్డింగ్. కాంపౌండ్ గేటు తెరవగానే ముందు కనిపించేది ముప్పుతైన గార్డెన్. మధ్య గుండ్రని మెట్ల మీద బోసినవ్వులు చిందిస్తున్న నిలువెత్తు గాంధీతాత విగ్రహం.

స్కూలులో అడుగు పెడుతూనే సౌజన్య మనసు గుబులెత్తింది. 'ఇదే నా మందిరం. దీని మధ్యతత్వ గౌరవం కాపాడే మనోధైర్యం, సౌజన్యం నాకు ప్రసాదించు, తల్లీ!' అని మనసులోనే భగవంతుని ప్రార్థించింది.

వార్షిక దినము, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించి, తన ఆలోచనలు, ఆదర్శాలు వారికి వివరించి, స్కూలులో పిల్లి పిల్లలు పెట్టడంతో వారి మనసులు సహకారానికి అర్థమయింది. ''అమ్మగారు'' తమ వాడ్ మెంబర్ అయినందుకు ప్రసాద్ ఉత్సాహానికి హద్దే లేదు. మరుసటి ఇళ్ళు అద్దెకు దొరికేవరకూ అమ్మగారిని తమ ఇంట్లోనే ఒక గదిలో ఉంచాలని ఉవిళ్ళూరుతూ ఉన్నాడు.

సౌజన్య ప్రసాద్‌ని 'మీరు' అని గౌరవించబోయింది. తనను ఇంకా 'అమ్మగారూ' అని పిలవడం బాగు లేదంది. ''అలా అయితే అసలు మీతో మాటాడను'' అని మారాం చేశాడు ప్రసాద్, ఆరాధనా భావం నిండిన కళ్ళతో. ప్రసాద్ చెప్పిన దాన్నిబట్టి స్కూలు పరిస్థితులు కొంత అర్థం అయాయి సౌజన్యకు.

ఇక్కడ ఉపాధ్యాయులలో రెండు వర్గాలు ఉన్నాయి. ఒక వర్గం వాటు అసలు స్కూలులో పాఠాలు చెప్పరు. ప్రైవేట్లు చెబుతారు. పిల్లల్ని స్వంత మార్కులు కోసెయ్యడం కాని చేయలేరు. అయితే, మొదటి వర్గంలోని వారంతా ఆఊరి పెద్దలకు ఏదో రూపేణా కావలసిన వారు. ఆ భరోసా తోనే వారు బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తున్నారు. తమ పిల్లలు పాస్ అవుతున్నంత వరకూ ఊరి పెద్దలకు మాస్టారు పాఠాలు చెబుతున్నారా, లేదా అనేది అక్కర్లేదు. ఇలాంటి విషమ పరిస్థితుల్లో గత్యంతరం లేక రెండవ వర్గం మొదటి వర్గంతో పేతులు కలపనున్న తరుణంలో సౌజన్య రావడం జరిగింది.

''ఇక నుండి మేము త్రికరణ శుద్ధిగా లక్ష్యసిద్ధి కోసం పాటు పడతాం. మీరు దారి చూపి, మమ్మల్ని నడపండి... స్కూలుని ఆదర్శ పాఠశాలగా తీర్చి దిద్దండి. మా సంపూర్ణ సహకారం, దైవకృప మీకు సమృద్ధిగా ఉంటాయి'' అన్నాడు ప్రసాద్ ఆవేశంగా.

• •

ప్రసాద్ అభిప్రాయం కాక, స్వంత అభిప్రాయం ఏర్పరుచుకోవాలని స్కూలు పని తీరుని అన్ని కోణాల నుండి వారు గబుదు రోజులు తీవ్రంగా పరిశీలించింది సౌజన్య. విద్యార్థుల్లో కాస్త క్రమశిక్షణా లోపం ఉన్నా, ఉపాధ్యాయులు సరి అయిన విధంగా మందలించకుండా ఊటకోవడం వల్లనే వారు అల్లా తయారైనారు అని గ్రహించింది. ముఖ్యంగా ఊరిలో అతి పెద్దమనుష్యులకు అతి దగ్గర బంధువులైన ఇద్దరి వల్లనే సమస్య అన్ని పుడుతున్నాయని గ్రహించింది. ధైర్యంగా వారిద్దర్నీ దారిలో పెట్టేసిట్టయితే పాఠశాల దివ్యంగా ఉంటుందని ఆమె భావించింది. ఆ ఇద్దరిలో ఒకరు రావు, మరొకరు జాతీయ బహుమతి (ఉత్తమ ఉపాధ్యాయుడుగా) పొందిన దాసుగారు.

రావు ఆ స్కూలు లోనే చదివి, ఇప్పుడు దాదాపు పని చేస్తున్నాడు. అతని స్నేహితులైన పూర్వ విద్యార్థులు సిగరెట్లు, పీలుస్తూ, లుంగీలు ఎగట్టి అతనికోసం రోజూ వస్తూనే ఉంటారు. రావు క్లాసు పిల్లల్ని వాళ్ళతో పెట్టి పంపుతాడు. అమ్మాయిలు మాత్రం భయపడుతూ, స్కూలు అంతా కలియ దిరుగుతారు.

ఇక జాతీయ బహుమతి గ్రహీత ఉత్తమ ఉపాధ్యాయుడు దాసుగారు స్కూలుకి వస్తుంటారు. అప్పుడు అబ్బాయిలు అమ్మాయిలు ఒక్కసారి దయ దక్షిణ కారణం వెళ్ళిపోతారు. ప్రాణంలేని వాళ్ళనుకి వెళ్ళడం, మనస్సైన పాఠాలు వారుకుని

సీతన్న. బాగా పనులూ బాగుపడి టి. వి. ఇచ్చి అతనిని సంతోషపెట్టి సౌజన్య. నమ్మకాలకు అలవాటుపడిన సౌజన్యకు ఈ సమస్యలు కొత్త అనుభవం. సీతన్న వెళ్ళిపోగానే, మనసు మళ్ళా కలత పారింది. పైగా అత్తవాళ్ళు తొరకక మరింత చికాకుగా ఉంది. భోజనం చేసి, ఏమీ తోచక, మనశ్శాంతి వెదుక్కుంటూ రామాలయానికి వెళ్ళింది. అక్కడ పది రోజులుగా మహాభారత కథాకాలక్షేపం జరుగుతూంది. ఆ రోజున గీత పరమార్థాన్ని చక్కగా వివరిస్తున్నాడు పారిడాసు. "యుద్ధధర్మం పోయిన" పెద్దయ్యగారు హఠాత్తుగా లేచి వేదిక ఎక్కి హరిదాసుకు నూటపదహార్లు కానుక చదివించారు. ఉంటే, రాసుగారు మహాభారతం ఆపేసి పెద్దయ్యగారి భారతం వర్ణించడం మొదలు పెట్టాడు— "ఇలాంటి పుణ్యమూర్తులూ, భక్తులూ ఉండబట్టే మన దేశంలో ధర్మం ఈ మాత్రంగా నైనా నిలిచి ఉంది" అంటూ.

ఈ కీర్తన వినలేక, సౌజన్య లేచింది. స్కూలుకి వచ్చి తోటలోకి వెళ్ళింది. పుచ్చ పూవుల్లాంటి తెల్లని వెన్నెలలో చల్లని బోసి నవ్వుల గాంధీతాత! తోటలోని మొక్కలన్నీ ఆయన శాంతి సందేశాన్ని వింటూ పరవశిస్తున్నట్టు తల లూపు తున్నాయి. వివిధ పుష్ప సౌరభాలతో ప్రశాంతంగా ఉన్న ఈ స్థలాన్ని విడిచి మనశ్శాంతిని వెదుక్కుంటూ ఆలయానికి వెళ్ళినందుకు నవ్వు వచ్చిం

దాటెకు. వ్రాదయం నిండా పోయిగా గాలి పీల్చుకొని, గాంధీతాత పాదాల వద్ద కూర్చుంది. తన జీవితాన్ని మెమరు చేసుకుంటూ కళ్ళు మూసుకుని ఎంత సేపు అలా కూర్చుందో ఏమో ఏదో శబ్దం కాగా తుళ్ళి పడి వెక్కి చూచింది.

ఎదురుగా కనిపించిన దృశ్యం చూచి నిర్ఘాంత పోయి, రెండు చేతులతోనూ కళ్ళు మూసుకుంది. సిగ్గు, కోపం, అసహ్యం ముప్పిరి గొనగా, భూమి పగిలి అందులో కూలిపోతే బాగుండునని అనిపించింది, ఆమెకు.

ఒకే పరికతో నవరించుకుని తల తుంచుకుని గబగబ వెళ్ళిపోయిం దా పెద్దాయన. కనీసం 'దొరికి పోయావే' అన్న బాధకూడా రావు మొదాలో కనిపించక పోయేవరకి తమ తాను నిగ్రహించుకోలేక అతనిని వెడా పడా తిట్టి పోసింది సౌజన్య. బట్టలు తొడు క్కుని, ఏదో జరగనట్టే బయటకు నడిచాడు రావు.

గాంధీతాత బొమ్మవు లింకా నిర తిమ్ముతూనే ఉన్నాడు. "ఇప్పుడేం చెబుతావు, పంతులమ్మా?" అని పెద్దయ్య వెకిలిగా అడిగినట్టు అనిపించింది. ఇప్పుడేం చేయాలి? పై అధికారులకు రిపోర్టు చేస్తే రావుతో బాటు ఆ అమ్మాయి భవిష్యత్తుకూడా నాశనం అవుతుంది. ఊరుకుంటే నేరాన్ని ప్రోత్సహించినట్టు అవుతుంది. ఏం చేయాలి? ఇప్పుడు?

ఈ సమస్యతో సతమతమౌతూ, అత్యంగా నిద్ర పోయి, బారెడు పొద్దెక్కాక లేచి కిటికీ తెరిచి చూస్తూనే ఒళ్ళు మోద పిడుగు పడినట్టు అచేతనంగా ఉండిపోయింది సౌజన్య. ఎదురుగా గోడ మోద పిచ్చి వ్రాతలూ, తనమా ప్రసాద్‌మా పోల్చి బక్కాతు బొమ్మలూ! పొగరికక ఎంత పెరిగినా మనిషి మారకేడు అనడానికి నిదర్శనగా. చప్పట్లు తుంచి తప్పు, పమ్మెట పోట్లు పొంది ఆమె వ్రాదయం వ్రయ్యలైంది. కన్నీళ్ళు కారి ఆమె కళ్ళు కరువుదీరా బాట బాట వర్షించాయి.

"అమ్మగారూ!" అంటూ, రోజూ కన్నా ముందుగా వచ్చిన ప్రసాద్, తప్పు చేసిన వాడిలా తల దించుకుని, "మా ఇంటివద్దకూడా ఇలానే రాశారమ్మ గారూ. . ." అన్నాడు ఎలాగో గొంతు పెగల్చుకుని. తరవాత గొంతు సవరించు కొని దృఢ స్వరంతో, "అమ్మగారూ, అది రాసిన వారికీ, రాయించిన వారికీ మీ రెంత పవిత్ర మూర్తియో తెలుసు. మన విద్యార్థుల్లో చాలా మందికి మీ రంటే పవిత్ర భావం ఉంది. మీరు

తులి - ఒళ్ళో
ఎడమ: సర్వసాధారణమైన
(కిటికీ పాటు)

మాత్రం గోడ మోద రాతల్ని లక్ష్య పెట్టకండి. తప్పుచేసిన వాడే తప్పించుకుని తిరుగుతాడు. భయపడతాడు. బాధ పడతాడు. ఏ తప్పూ చేయని మీ రెందుకు కుమిలి పోతున్నారు? బాధ పడు తున్నారు? తేలి తల ఎత్తుకుని, పట్టపు రేమగలరు, హాయిగా సంచరించండి. కుక్కల్ని మొరగనివ్వండి. మొరిగి, మొరిగి అవే ఊరుకుంటాయి. మీరు బాధపడు తున్నట్టు వారికి తెలిస్తే వాళ్ళు మిమ్మల్ని మరింత బాధ పెడతారు. తేలండి. మాస్టార్లు వచ్చేస్తున్నారు" అన్నాడు ఆవేశంతో ఊగిపోతూ.

తమ తీర్పు రిర్చిన బొమ్మ ప్రసాద్— తనకే పాఠబోధ చేస్తున్నాడు! పిచ్చిరిత వ్రాతలతో అతనే చూస్తున్న సౌజన్యలో ఇంతకు ముందున్న దిగులు తొలగి పోయి, ఒక విధమైన తృప్తి చోటు చేసుకుంది. తుదకు, ఆత్మ విశ్వాసం తొణికిన లాడుతున్న స్వరంతో, "ప్రసాద్, నిన్ను చూసి నేను గర్వపడుతున్నా నయ్యా" అంది.

గోడమోది వ్రాతల్ని తుడిపించడానికి కూడా ప్రయత్నించలేదు సౌజన్య వాటిని చూచి పిచ్చి కోతిలా ఆమె గంతులు వేస్తూంటే మీ రవ్వకోవాలని ఉవ్విళ్ళూరిన వారికి ఆశాభంగమే కలిగింది స్వతహాగా మంచి వాళ్ళయిన విద్యార్థులా వ్రాతల్ని చూసి, సిగ్గుపడి తుడిచేశారు. విద్యార్థి నాయకుడు "అమ్మగారూ, ఆ రాతల్ని చూచి మేము చాలా సిగ్గుపడు తున్నాం. రాసిన వాణ్ణి తప్పకుండా మేమే పట్టుకుని మీకు అప్పజెబుతాం. మీరు బాధ పడకండమ్మగారూ" అన్నాడు దీనంగా మొగం పెట్టి.

విద్యార్థులలో ఈ చైతన్యాన్ని ఆమె ఊహించలేకపోయింది. వెంటనే ఆమె కళ్ళలో నీరు నిలిచింది. ఈ సారి దుఃఖం వల్ల కాదు; సంతోషం పట్టలేక. గద్గద మైన స్వరాన్ని సవరించుకుని, "లేదు బాబూ, దీనిలో మీ తప్పు లేదు, మళ్లా పూలా స్వచ్ఛమైన మనసులు మీవి. పెద్దలమైన మేమే మీ మనసుల్లో విషం పోస్తున్నాం. మంచీ, చెడ్డా గుర్తించగల మీ లాటి వారే దేశానికి కావాలి" అన్నది. అమ్మగారి కళ్ళలో నిలిచిన నీటిని చూచి విద్యార్థి నాయకుడుకూడా కన్నీళ్ళు పెట్టు కున్నాడు.

'ఈమె లోంగే ఘటం కా'దని ఊరి పెద్దలూ, ఉపాధ్యాయులూ గుర్తించిన మూడో నాటికి ఆమెను బదిలీ చేస్తున్నట్టు ఆర్డరు వచ్చింది. బదిలీ చేయించిన వారు ఎవరో ఆమె తేలికగానే గ్రహించింది. 'అవసరం నాది కాదు మీదే' అనుకుంటే, వాళ్ళు సంతోషిం. అంటనా, హృదయంలో కాస్త చేదు మిగిలి పోయింది. ఎలా మంది విద్యార్థులూ ప్రసాద్ లాంటి ఉపాధ్యాయులూ చాలా మారించినా, చేయ గలిగిం దేముంది?

మళ్ళీ పమ్మాన వళ మళ్ళీ చప్పట్లు. కాని, ఈ చప్పట్లు మాత్రం పూర్తిగా తన విజయానికి సంబంధించినవి కావు!

మ్కాలు నుండి వెళ్ళిపోతూ, గాంధీతాత విగ్రహం ముందు ఆగింది సౌజన్య. చిరునవ్వు చిందిస్తూనే ఉన్నాడు తాత! 'రామరాజ్యం స్థాపించాలి కలలు కన్నావు. తాతా, మాకు నీ రామరాజ్యం! మాకుని మురిపిం!' అనుకుని బరు వెక్కిన వ్రాదయంతో ముందడుగు వేసింది.

* * *

కాంగర్వంలో మరో పది సంవత్సరాలు కలిసి పోయాయి. ఈ లోగా సౌజన్య ఎమ్.ఎ. పాసై లెక్చరర్ కావడం, బొంకులదిబ్బ హైస్కూలు జూనియర్ కాలేజీగా మారడం, ఆ కాలేజీకి ప్రిన్సిపల్‌గా సౌజన్యను వేయడం జరిగింది. ఆమె రోజే బొంకులదిబ్బ వెళ్ళ బోతున్నది. అందుకే ఈ పమ్మాన వళ.

దైవ నిర్ణయం ఎంత విచిత్రంగా ఉంటుంది! ఆనాడు బొంకులదిబ్బ నుండి బదిలీ అయినప్పుడు ఆ ఊరికీ, తనకూ ఋణం తీరిందనుకుంది. కానీ, మళ్ళీ అదే ఊరికి పది సంవత్సరాల తరవాత ప్రిన్సిపల్ హోదాలో వెళ్ళబోతున్నది! ఆర్డరు చేతికి రాగానే 'మళ్ళీ బొంకుల దిబ్బా?' అని మనసు ఉసూరు మంది. ఆ నాడు వ్రాదయంలో దిగిన ముల్లు ఈ నాడు కలుక్కు మన్నది. కాని, అది క్షణికమే.

ఈ నాడు పరిస్థితి వేరు. దేశంలో అత్యవసర పరిస్థితి వెలకొని ఉంది. జాతి జాగృతం అయింది. పెద్దయ్యల పలుకుబడి సంచబడి, మంచి రోజులు వచ్చాయి. దేశం నిండా వ్యాపించి ఉన్న బొంకుల దిబ్బలను పరి చేయడానికి తగిన వాతావరణం ఇప్పుడు వెలకొని ఉంది. మంచికి ప్రోత్సాహం, చెడుకు దండన లభిస్తున్న మంచి రోజు లివి. అందుకని తను తప్పక బొంకులదిబ్బ వెళ్ళాలి. ఈ సారి అందరి నెమ్మనా పొంది, పాఠశాలను . . . కాదు, కాలేజీని ఆదర్శ ప్రాయంగా తీర్చి దిద్దాలి. సౌజన్య ఆలోచనలు కరిగి పోయాయి.

సభలో ఒక్కసారిగా చప్పట్లు మోగాయి. అందరి ఉపన్యాసాలూ పూర్తి అయినట్టున్నాయి. కాలేజీ యూనియన్ ప్రెసిడెంటు ముగింపు సందేశం ఇవ్వవలసినదిగా తనను కోరు తున్నాడు.

సౌజన్య లేచి నిలబడి గొంతు సవరించుకుంది.

*